క్లుప్తంగా

చెత్తను రిక్షాలో వేయాలి



చెత్త రిక్షాను ప్రారంభిస్తున్న డిప్యూటీ కమిషనర్ సుజాత

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ డివిజన్ వెంకటేశ్వరకాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెత్త సేకరించే రిక్షాను సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుజాత బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలనీ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. రిక్షాలోనే చెత్తను వేసి ప్రతి ఒక్కరూ కాలనీ పరిశుభ్రత కోసం సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌చార్జి నీలిమ, ఎస్‌ఎఫ్‌ఏ శ్రీను, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కోశాధికారి సాయికిరణ్, మధుసూదన్‌రెడ్డి, విజయ్‌కుమార్, నరేష్, సుధాకరాచారి తదితరులు పాల్గొన్నారు.

సీఐకి సన్మానం



సీఐ, ఎస్‌ఐలను సన్మానిస్తున్న నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు

కందుకూరు: మండల నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు పి.రమేష్ ఆధ్వర్యంలో నేతలు ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కందుకూరు సీఐ సీతారాం, ఎస్‌ఐ పరమేష్‌లను బుధవారం సన్మానించారు. ఆయన వెంట ఆ సంఘం నాయకులు సురేష్, అనిల్, మహేష్, పి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

రూ.1.51 లక్షలు అందజేసిన ఎంపీటీసీ మాజీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి



ఆలయ కమిటీ సభ్యులకు చెక్కు అందజేస్తున్న భాస్కర్‌రెడ్డి

మీర్‌పేట: మీర్‌పేట–జిల్లెలగూడ పాత గ్రామంలోని పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణానికి ఎంపీటీసీ మాజీ సభ్యుడు పోరెడ్డి భాస్కర్‌రెడ్డి రూ.1.51 లక్షల విరాళం అందజేశారు. బుధవారం ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులకు ఆయన నగదు చెక్కును ఇచ్చారు. తన వంతు బాధ్యతగా అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి విరాళం ఇచ్చానని, భవిష్యత్‌లోనూ ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, యాదిరెడ్డి, వల్లభ్‌గౌడ్, అంజిరెడ్డి, జంగారెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

నాగోలు: సర్వీస్ రోడ్డులో ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలను జీహెచ్‌ఎంసీ సరూర్‌నగర్ సర్కిల్ అధికారులు, ఎల్‌బీనగర్ ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. దిల్‌సుఖ్‌నగర్ రాజధాని థియేటర్ నుంచి ఎల్‌బీనగర్ మెట్రో వరకు అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. చైతన్యపురి, కొత్తపేట, ఆర్‌కేపురం, ఎన్టీఆర్‌నగర్, గ్రీన్‌హిల్స్‌కాలనీ, రంగారెడ్డి కోర్టు ప్రాంతాల్లోని ఫుట్‌పాత్‌లపై నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

ఎల్‌బీనగర్: అభివృద్ధి పనులలో నాణ్యత పాటిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఎస్‌కేడీనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట ఏఈ నరేందర్, నాయకులు సుధాకర్‌రెడ్డి, రఘురాంనేత, అమరేందర్‌రెడ్డి, వెంకటరమణ, కృష్ణరావు, అశ్విన్, సురేష్‌కుమార్, సాయి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరలు టమాట రూ. 47, వంకాయ రూ. 28, బెండ రూ. 35, పచ్చిమిర్చి రూ. 55, కాకర రూ. 35, బీర రూ. 35, క్యాబేజీ రూ. 20, ఫ్రెంచి బీన్స్ రూ. 70, క్యారెట్ రూ. 45, దొండ రూ. 28, చిక్కుడు రూ. 70, గోకర రూ. 35, బీట్‌రూట్ రూ. 35, క్యాప్సికమ్ రూ. 50, ఆలు రూ. 40, దోస రూ. 18, సొర రూ. 11, పొట్ల రూ. 13, ఉల్లిగడ్డ రూ. 39 గా ఉన్నాయి.



బడంగ్‌పేట పాఠశాలలో పనిచేయని ఆర్వో వాటర్ ప్లాంట్



బాలాపూర్‌లో అధ్వానంగా మరుగుదొడ్లు

సర్కారు బడి.. సమస్యల సుడి

పనిచేయని ఆర్వో వాటర్ ప్లాంట్, దుర్వాసనతో కూడిన మరుగుదొడ్లు, అపరిశుభ్రమైన వాతావరణం, సిబ్బంది కొరత.. ఇవీ ప్రభుత్వ పాఠశాలల్లో అధికార యంత్రాంగాన్ని వెక్కిరిస్తున్న ప్రధాన సమస్యలు. ప్రభుత్వాలు మారుతున్నా సర్కారు బడుల దీనస్థితి మాత్రం మారడం లేదు.

- స్కావెంజర్లు లేక పారిశుద్ధ్యం పడక
- తాగునీటి కోసం విద్యార్థుల అవస్థలు
- పట్టించుకోని అధికార యంత్రాంగం



మల్లాపూర్ పాఠశాలలో పేరుకుపోయిన చెత్త

బడంగ్‌పేట్: సమస్యలతో బాలాపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు సతమతమవుతున్నాయి. ఆయా పరిధిలోని స్థానిక నాయకులు కొంత మేరకు పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నప్పటికీ ప్రధాన సమస్యలు మాత్రం తీరడం లేదు. దీంతో పాఠశాలల్లో పేరుకుపోతున్న వసతుల లేమి విద్యార్థుల పాలిట శాపంగా మారింది. ఫలితంగా చిన్నారులు చదువులపై తీవ్ర ఒత్తిడి పడి లక్ష్యాన్ని చేరుకోలేక పోతున్నారు. మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు కలిసి మొత్తం 38 ఉన్నాయి. వీటిలో ఏడు వేలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. గతంలో సమగ్రశిక్ష అభియాన్‌లో భాగంగా కొన్ని పాఠశాలల్లో అదనపు గదులు నిర్మించి అన్ని వసతులు కల్పించారు. మరికొన్ని బడుల్లో వసతులు లేక విద్యార్థినులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

దుర్వాసనతో మరుగుదొడ్లు

బాలాపూర్ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు దుర్వాసనతో కంపుకొడుతున్నాయి. మల్లాపూర్ ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో టాయిలెట్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. పరిసరాలు చెత్తాచెదారంతో నిండిపోయాయి. మధ్యాహ్న భోజనంలో మిగిలిన వ్యర్థాన్ని పాఠశాల గదుల ముందు కుప్పలుగా పారవేయడంతో ఈగలు, దోమలు వృద్ధి చెందుతున్నాయి. అలాగే బడంగ్‌పేట జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆర్వోప్లాంట్ పనిచేయకపోవడంతో విద్యార్థులు బోరు వాటర్‌ను తాగుతున్నారు. బాలాపూర్ ఉన్నత పాఠశాలలో టాయిలెట్లను శుభ్రం చేసే సిబ్బంది లేకపోవడంతో దుర్గంధం వ్యాపిస్తోంది. అలాగే నాదర్‌గుల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో మరుగుదొడ్లు శుభ్రం లేక బాల బాలికలు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలా 38 పాఠశాలలో ఏదో ఒక సమస్య విద్యార్థులను వేధిస్తోంది. బడంగ్‌పేట్ కార్పొరేషన్ నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య సిబ్బందిని నియమించేందుకు రూ.25 లక్షల టెండర్ ప్రక్రియను పిలిచినా ఎవరూ ముందుకు రాలేదు. త్వరితగతిన పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆయా విద్యార్థులు కోరుతున్నారు.

సమస్యలు తెలుసుకుంటాం



మండలంలోని ప్రధానోపాధ్యాయులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి ఏఏ పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయో తెలుసుకుంటా. నివేదికను స్థానిక ప్రజాప్రతినిధులకు అందజేస్తా. స్కావెంజర్లు లేక పాఠశాలల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం పాఠశాలలో వసతులు కల్పించేందుకు కమిటీ వేయడం శుభపరిణామం.

– కృష్ణ, ఎంఈఓ, బాలాపూర్

సీజనల్ వ్యాధులు సోకకుండా అవగాహన



గీతాలాపన చేస్తున్న కళాకారులు

కందుకూరు: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల స్వచ్ఛతను కాపాడి వ్యాధుల బారిన పడకుండా రక్షించుకోవాలని కళాకారులు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీపీఆర్‌ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం బుధవారం కందుకూరులో ప్రచారం చేశారు. ప్రస్తుతం వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ తదితర విషయాలపై ప్రజలకు తమ ఆట, పాటలతో అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాకారులు అనిల్, లింగాశ్రీనివాస్, నిఖిలేశ్వర్, రాజేశ్వరి, వసంతలక్ష్మి, సునీత, జ్యోత్స్న, సత్యవాణి, కరుణ, దీక్షిత, అపూర్వ, అమూల్య, సంధ్య పాల్గొన్నారు.

స్మితా సబర్వాల్ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నేతలు

ఇబ్రహీంపట్నం: వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్ల జంగయ్య ఆధ్వర్యంలో ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ దిష్టిబొమ్మను బుధవారం ఇబ్రహీంపట్నంలో దహనం చేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ దివ్యాంగులను అవమానపరిచేవిధంగా స్మితా సబర్వాల్ ఎక్స్ సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. విమానాలు నడపగలరా? శస్త్ర చికిత్సలు దివ్యాంగులు చేయగలరా? అని వాఖ్యానించడం ఆమె దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు. ఒక ఐఏఎస్ అధికారి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా, రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా మాట్లాడటం దివ్యాంగుల హక్కులను కాలరాయడమేనన్నారు. 2016 దివ్యాంగుల హక్కుల చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులే ఇలా మాట్లాడితే ఎలా? అంటూ ప్రశ్నించారు? స్మితా సబర్వాల్ వాఖ్యలు వ్యక్తిగత విషయంగా పాలకులు మాట్లాడుతున్నరంటే దీనివెనుక ప్రభుత్వ కుట్ర దాగి ఉందని జంగయ్య ఆరోపించారు. దివ్యాంగులకు స్మిత సబర్వాల్ తక్షణమే క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కె శ్రీనివాస్, రాజు, జంగయ్య, బాల్‌రాజ్, యాదయ్య, సలీం, శ్రీను, సంజీవలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు



విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

మీర్‌పేట: మీర్‌పేటలోని లయన్స్‌క్లబ్ ఆఫ్ జిల్లెలగూడ గీతాంజలి ఆధ్వర్యంలో శ్రీ నేత్రాలయ కంటి ఆస్పత్రి సహకారంతో బుధవారం ఆర్‌సీఐ రోడ్డులోని క్లబ్ భవనంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరాన్ని మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. దీన్‌దయాళ్‌నగర్, కళానగర్‌లలోని పాఠశాలల విద్యార్థులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారని స్థానిక కార్పొరేటర్ ఎనుగుల అనిల్‌యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మహేంద్రకుమార్‌రెడ్డి, రీజన్ చైర్‌పర్సన్ లయన్ ఏ.మహేందర్‌రెడ్డి, లయన్ హరిబాబు, జోనల్ చైర్‌పర్సన్ బుచ్చయ్య, భాస్కర్‌రెడ్డి, క్లబ్ సభ్యులు సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వేణుమాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇతర జిల్లాల వారిని రంగారెడ్డికి బదిలీ చేయొద్దు



సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న పీఆర్‌టీయూ నాయకులు

వనస్థలిపురం: ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా ఇతర జిల్లాలలోని వారిని రంగారెడ్డి జిల్లాలోకి బదిలీ చేయరాదని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్ అన్నారు. పీఆర్‌టీయూటీఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు వారోత్సవాల్లో భాగంగా బుధవారం జెడ్పీహెచ్‌ఎస్ వనస్థలిపురం, హయత్‌నగర్ పాఠశాలల్లో చేపట్టిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. సమస్యల సాధనకు పీఆర్‌టీయూటీఎస్ నిరంతరం పోరాడుతుందన్నారు. ఉమ్మడి ఏకీకృత సర్వీసు రూల్స్‌ను సాధించి ఉపాధ్యాయులు, ఎంఈఓ, జేఎల్, డైట్ లెక్చరర్ ప్రమోషన్లను ఇప్పిస్తామని, పెండింగ్‌లో ఉన్న 5 డీఏలు, 50 శాతం ఫిట్‌మెంట్ ఇప్పిస్తూ పీఆర్‌సీ ఏర్పాటు చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి దీన్‌దయాళ్‌రెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురారి పాల్గొన్నారు.

అభివృద్ధిలో కార్యదర్శుల పాత్ర కీలకం

ఎంపీడీఓ శైలజ



బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శులను సన్మానించిన ఎంపీడీఓ శైలజ

మహేశ్వరం: గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని ఎంపీడీఓ శైలజ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశం మందిరంలో బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పాటు పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమన్నారు. పల్లె ప్రగతి కింద వైకుంఠధామాలు, నర్సరీలు, పల్లె ప్రకృతివనం, వన మహోత్సవం, డంపింగ్ యార్డులు తదితరాల్లో వీరి శ్రమ మరువలేనిదన్నారు. గ్రామాల వికాసానికి కృషి చేశారన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఎక్కడ పని చేసిన బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. అంతకు ముందు కార్యదర్శులు, అటెండర్లను శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ రవీందర్‌రెడ్డి, ఉపాధిహామీ అధికారి ప్రమీళ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

వలుచోట్ల బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నేతల కేక్ కటింగ్



మహేశ్వరం: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మహేశ్వరం: తెలంగాణకు భారీ పరిశ్రమలు తీసుకొచ్చి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన మాజీ మంత్రి కేటీఆర్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు హన్మగళ్ల చంద్రయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ.. రాష్ట్రానికి కేటీఆర్ సేవలు ఎంతో అవసరమని, భవిష్యత్‌లో ఆయన సీఎం అవుతారన్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రయ్యముదిరాజ్, నవీన్, మనోహర్, రాజునాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.రాజునాయక్, మోతిలాల్‌నాయక్, శ్రీనివాస్, పాండు, అదిల్‌అలీ, బాలయ్య, యాదగిరి, బాల్‌రాజ్, రాజేష్, కార్తీక్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

షాహీన్‌నగర్‌లో..

పహాడీషరీఫ్: మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల రామారావు జన్మదినం సందర్భంగా జల్‌పల్లి మున్సిపాలిటీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫొద్దీన్ హామెద్ ఆధ్వర్యంలో షాహీన్‌నగర్‌లో బుధవారం వేడుక నిర్వహించారు. పార్టీ నాయకులతో కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కేటీఆర్ పాత్ర ఎంతో కీలకమన్నారు. ఐటీ మంత్రిగా రాష్ట్రానికి ఎన్నో కంపెనీలు తీసుకొచ్చిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ బదర్, మేరాజ్‌ఖాన్, బర్కత్‌అలీ, సయ్యద్‌ఆరీఫ్, కరీం, అలీమన్సూరీ, సలీం, జావెద్, అజ్జూ, మక్దూం తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో..

కందుకూరు: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కార్తీక్, దేవేందర్, ప్రకాష్‌రెడ్డి, దర్శన్‌రెడ్డి, దీక్షిత్‌రెడ్డి, జైపాల్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్‌లో పండ్ల పంపిణీ

మీర్‌పేట: బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం మీర్‌పేట కార్పొరేషన్ పరిధి బాలాపూర్ చౌరస్తాలో పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్థానికులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. గత పదేళ్లలో కేటీఆర్ ఎన్నో ఐటీ పరిశ్రమలను తీసుకొచ్చి హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేశారని కామేష్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, నాయకులు భూపేష్‌గౌడ్, శ్రీనునాయక్, విజయలక్ష్మి, సునీతా బాలరాజు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట: బాలాపూర్ చౌరస్తాలో..



పహాడీషరీఫ్: షాహీన్‌నగర్‌లో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



కందుకూరులో నేతల సందడి

బాలాపూర్ బోనాలకు ఆలయాలు సిద్ధం



బాలాపూర్ రోడ్లను శుభ్రం చేయిస్తున్న కార్పొరేటర్ ప్రభాకర్‌రెడ్డి

బడంగ్‌పేట్: బోనాల ఉత్సవాలకు బాలాపూర్‌లోని ఆలయాలు సిద్ధమయ్యాయి. గురువారం నిర్వహించే ఈ బోనాలకు దేవాలయాల పరిసరాలను అధికారులు శుభ్రం చేయిస్తున్నారు. మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్‌లోని ప్రధాన రోడ్లను జేసీబీ సాయంతో చదును చేయిస్తున్నారు. పోచమ్మ, ఎర్ర మైసమ్మ, నల్ల పోచమ్మ గుడులను అందంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన కంఠ మహేశ్వర సురామాంబ అమ్మవార్లను మాజీ వైస్‌చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి దర్శించుకుని పూజలు చేశారు.

18న పద్మశాలి సంఘం ఎన్నికలు



నోటిఫికేషన్‌ను విడుదల చేస్తున్న ఎన్నికల అధికారులు

మన్సూరాబాద్: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎన్నికల అధికారులు రావిరాల నరసయ్య, మాచర్ల రంగయ్య, ఉదయ్‌కుమార్ ఎల్‌బీనగర్ ఎల్‌పీటీ మార్కెట్‌లోని సంఘం ప్రధాన కార్యాలయంలో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 29 నుంచి 31వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని ఆగస్టు1న స్క్రూట్నీ నిర్వహించి గుర్తులు కేటాయిస్తామన్నారు. 18న రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ నిర్వహించి సాయంత్రం 5 గంటల నుంచి ఓట్లను లెక్కించి విజేతలను ప్రకటిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన 48,381 పద్మశాలి ఓటర్లతో ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల కోర్ కమిటీ నేతలు బాల్‌రాజ్, రాజ్‌కుమార్, లింగయ్య, యాదగిరి, శ్రీనివాస్, సుధాకర్‌రావు, రమేష్, ధనంజయ్య, శంకర్, వరందాములు, మల్లేషం, లక్ష్మినర్సయ్య పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకం

లింగోజిగూడ: రోడ్డు ప్రమాదాల నివారణలో ఆర్టీసీ డ్రైవర్ల పాత్ర కీలకమని వనస్థలిపురం ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. హయత్‌నగర్ డిపో 1,2 లో బుధవారం నిర్వహించిన ప్రమాద రహిత వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. ఆర్టీసీ డ్రైవర్లు క్రమశిక్షణతో బస్సులు నడుపుతారన్నారు .డ్రైవింగ్‌లో ఫోన్ మాట్లాడం, మద్యం తాగి వాహనాలు నడపడంతోనే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. బస్సులను రోడ్డు మధ్యలో నిలుపొరాదన్నారు. అనంతరం విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలు చేయాని డ్రైవర్లను సన్మానించారు.కార్యక్రమంలో డిపో మేనేజర్లు విజయ్, శ్రీనివాస్, సహాయ మేనేజర్లు విజయ్‌కుమార్, రమాదేవి పాల్గొన్నారు.